# ధూ...

పి.వి. సునీల్ కుమార్

**THOO...**

A short story by P.V. Sunil Kumar

First Impression: September, 2014

Cover & Layout Design : Pammu

©: Author

For Copies:
Help Desk,
Somajiguda, Hyderabad.

email: sunil999@gmail.com

Price: **Rs.10*/-**

***Proceeds from the sale of this book will go towards the legal battle of Chunduru victims.**

# సాహసంతో కూడిన కథనం

**కుల** వ్యవస్థ పునాదులపై నిర్మితమైన మన సమాజంలో ఎంత ఆధునికత వచ్చినా, శాస్త్ర విజ్ఞానం మరెంతగా పెరిగినా, ఆ అసమానతలు నేటికీ ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. చుండూరు ఘటన, తీర్పు నేపథ్యంలో విద్యావంతుడైన, పోలీసు ఉన్నతాధికారిగా ఉన్న పి.వి. సునీల్ కుమార్ కలం నుంచి వెలువడిన అక్షరాగ్నులే ఈ కథ. ఒక ఘటనకు అగ్రకుల, అట్టడుగువర్గాల హృదయాంతరంగాల వాణిగా ఈ కథను చెప్పారు. ఇది సాహసంతో కూడిన కథనం, తెలుగు కథా సాహిత్యంలో ఒ వినూత్న ప్రక్రియగా చెప్పాలి. ఇక చదవండి.

**– శ్రీ ముత్యాల ప్రసాద్,**
*ఎడిటర్, విశాలాంధ్ర*

ముసలి లంజకొడుకు ఎంత పని చేసేడు? పెద్దాయన అని కూడా చూడకుండా థూ... అని మొహం మీద ఉమ్మేడు. అసలు ముసలాడికి గత ఇరవై ఏళ్ళుగా ఏదో జబ్బు చేసి ఉమ్ము రావడం లేదు. లాలాజలం రాకపోవడంతో వాడి నోరు ఎండిపోయి నెరళ్ళు విచ్చుకున్న బీడు పొలంలా ఉండేది. ఇరవై ఏళ్ళక్రితం వాడికి తల మీద తగిలిన దెబ్బతో కొంత మతి చలించిన మాట వాస్తవం. ఎప్పుడూ ఏదో గొణుక్కుంటూ, సణుక్కుంటూ ఉంటాడు. ఆ దెబ్బ వల్లే వాడికి ఉమ్మి రావడం కూడా ఆగిపోయింది. డాక్టర్లు దానికి జెరోస్టోమియా అని ఇంగ్లీషు పేరెట్టారు. కానీ ముసిలాడి దగ్గర ఇండియా కరెన్సీ దమ్మిడీ లేక పోవడంతో, వాడికి వైద్యం చెయ్యలేమని తెలుగులో చెప్పి తోలేశారు.

అప్పుడు వాడికి డాక్టరుమీద ఊద్దామనిపించింది. కానీ ఉమ్ము రాలేదు. అసలు వాడి జబ్బే అది కదా.

ఇరవై ఏళ్ళుగా వాడికి చాలామంది మీద ఊద్దామనిపించింది. కానీ ఉమ్ము రాలేదు. వాడి పేరు జోసప్పు.వాడి కథ వాడే చెప్పుకుంటే ఏం బావుంటుంది. వాడి కథా, వాడి ఊరి కథా, వాడ కథా బసివి రెడ్డినాయుడు గారు చెబితే బావుంటుంది. బసివి రెడ్డినాయుడు గారు చెప్పాక, కుంటి జోసప్పుకి కూడా ఓ చాన్సిద్దారి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Thoo**

* * *